05ATP07_05ATP07.qxd 07-03-2026 PM 11:19 Page 1



## కేతిరెడ్డి పెద్దారెడ్డిని సన్మానించిన రాబర్ట్



కేతిరెడ్డి పెద్దారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, మార్చి 7 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి తాడిపత్రి పట్టణ అధ్యక్షునిగా ఎంపికైన రాబర్ట్ శనివారం తాడిపత్రి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి తనకు వైసిపి తాడిపత్రి పట్టణ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డితో కేక్ కట్ చేయించి ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## అంగరంగవైభవంగా ఓబులేసుస్వామి కోన ఉత్సవం



ఓబులేసుస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

**యల్లనూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శనివారం ఓబులేసుస్వామి కోన ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయాన్నే ఓబులేసుస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. శనగల వంశీకులు ఎద్దులబండిపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వుంచి మేళతాళాల మధ్య ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి స్వామివారిని బొప్పేపల్లి కోనలో వుంచి ఉదయం కళ్యాణం నిర్వహిస్తారన్నారు. ఆదివారం స్వామివారు యల్లనూరుకు చేరుకున్నాక పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించనున్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో రంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన రంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయస్వామి, షిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన రంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## టెక్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



విద్యార్థినికి బహుమతి అందచేసిన కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త**

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్‌ప్రెసిడెంట్ కె.సుభాషిణి, కళాశాల జాయింట్ సెక్రటరీ కె.అంబిక హాజరయ్యారు. ఇందులో భాగంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలకు వివిధ రకాల క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో వాక్‌త్రో, ఫుడ్ ఫెస్ట్, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్‌ప్రెసిడెంట్ కె.సుభాషిణి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రతి ఒక రు కల్పనా చావ్లా, మేరికోమ్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జాయింట్ సెక్రటరీ కె.అంబిక మాట్లాడుతూ మహిళ కుటుంబానికే కాదు సమాజానికి కూడా శక్తి అన్నారు. అమ్మగా, అక్కగా, భార్యగా, చెల్లిగా ఎన్నో పాత్రలు పోషిస్తూ ముందుకు వెళుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నిహారిక, షాలిని, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, ఉమెన్స్ క్లబ్ ఇన్‌చార్జ్ సబిత, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**బుక్కరాయసముద్రం మార్చి 7 ప్రభాతవార్త**



రామాంజినేయులు ఫైల్ ఫోటో

మండల పరిధిలోని సంజీవపురం గ్రామానికి చెందిన మండ్లి రామాంజినేయులు (54) తండ్రి నారాయణ అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్నారు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు మండ్లి రామాంజి నేయులు తనకు ఉన్న 5 ఎకరాల పొలంలో పంటలు సాగుచేసుకుంటూ జీవనం గడుపు తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా పెట్టిన పంట చేతికి రాక,వచ్చిన పంటకు గిట్టుబాటు ధరలేక పంటకొరకు బ్యాంకు,ప్రవేటు వ్యక్తులవద్ద తెచ్చిన అప్పులు సుమారుగా 14 లక్షల వరకు ఉండడంతో వారికి అప్పులు చెల్లించలేక శనివారం మధ్యానం 3 గంటల సమయంలో నార్పల లో ఊజి మాత్రల్లు తీసుకొని వచ్చి సంజీవపురం గ్రామ సమీపాన మాత్రల్లు మింగి కూతురు లక్ష్మీదేవికి ఫోన్‌చేసి విషయం తెలపడంతో కుటుంబసభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు రామాంజినేయులను చికిత్స కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.మృతునికి భార్య అనుసూయ,ఇద్దరు కుమారులు భాస్కర్,రాజశేఖర్,కూతురు లక్ష్మీదేవి ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## ముగిసిన హాజివలి దర్గా ఉరుసు వేడుకలు



విద్యుత్‌దీప కాంతుల్లో హాజివలి దర్గా



ఉరుసుకు హాజరైన భక్తులు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 7 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలో వెలసిన హాజివలి దర్గా ఉరుసు వేడుకలు శనివారం జియారత్‌తో ముగిశాయి. హాజివలి దర్గా ఉరుసు కమిటీ నిర్వాహకులు షబ్బీర్‌బాష (గోరా) ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉరుసును పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఉరుసును పురస్కరించుకుని తాడిపత్రి ఆర్టీసి డిపో వారు ప్రత్యేక బస్సులు నడిపారు. భక్తులకు దర్గా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివగంగాధర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, మార్చి 7 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో చర్చి స్కూల్ విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఉన్న పరికరాలు, రికార్డులు, కంప్యూటర్స్, రిసెప్షన్ గది, స్టేషన్ హౌస్ ఆఫీసర్ గది చూపించి పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**యాడికి, మార్చి 7 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో శనివారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మహిళా సంఘం లీడర్ మంగళ లక్ష్మీదేవి, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్ జయశంకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు కీలక భూమిక వహిస్తున్నారని, వివిధ రంగాల్లో రాణిస్తున్నారని ఇందులో భాగంగా తమ వంతుగా మహిళలకు పొదుపు సంఘాల మహిళలకు వివిధ పథకాలను అందిస్తూ సకాలంలో రుణాలను మంజూరు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నా మన్నారు. తమ బ్యాంకులో మహిళా దినోత్సవాన్ని మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 7 ప్రభాతవార్త**



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని శివాలయం బైపాస్‌రోడ్డులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గౌస్‌బాష తెలిపారు. కర్ణాటకకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి యాడికి మండలం కేశవరాయునిపేటకు చెందిన మేడ సారి గంగాధర్‌ను అదుపు లోకి తీసుకుని అతని వద్ద నుండి 35 (15.75 క్వింటాళ్లు) ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జాతీయ అబాకస్ పోటీల్లో రెయిన్బో విద్యార్థి ప్రతిభ

- ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా మోనిష్ సాయిరెడ్డి




విద్యార్థి మోనిష్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ జయసింహారెడ్డి

**ఓబుళదేవరచెరువు, మార్చి ప్రభాతవార్త**

చెన్నై జాతీయ మ్యాక్స్ అబాకస్ పోటీల్లో స్థానిక రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి మోనిష్ సాయిరెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా నిలిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ జయసింహారెడ్డి తెలియచేశారు. జాతీయ అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ శనివారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఫిబ్రవరి 8న చెన్నై లో నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ మరియు మెంటల్ అర్థమెటిక్ పోటీల్లో మోనిష్ సాయిరెడ్డితో పాటు రెండో తరగతి విద్యార్థి రిషి వేదిక్ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. తమ విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలు వెలికి తీసి జాతీయ స్థాయిలో సత్తాచాటేలా శిక్షణ ఇచ్చిన మ్యాక్స్ అబాకస్ నిర్వాహకులు మధుసూదన్, రంజితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నానన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

## అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలి

- 10వ తేదీ లోపు వేతనాల పెంపు ప్రకటన చేయాల్సిందే
- 11 నుంచి దశల వారీ ఆందోళనలు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు ప్రధాన కార్యదర్శి నాగేంద్ర

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 7 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీల వేతనాల పెంచాలని,2019 నుండి ఒక రూపాయి కూడా వేతనం పెంచలేదు ధరలు 300 శాతం పైగా పెరిగినాయి. అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు వీరి న్యాయమైన ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలని, ఈ నెల 10 లోపు వేతనాల పెంపు ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం, గుజరాత్ హైకోర్టు తీర్పు అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఇటీవల విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు రానివ్వకుండా అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధం ప్రకటించడాన్ని తప్పుపట్టారు. అనంతపురంలోని ఎన్జీవో హోం నందు శనివారం సిఐటియు, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్. నాగేంద్ర కుమార్, రమాదేవి, విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యమంపై ప్రభుత్వం కనీసం చర్యలకు పిలవకపోవడంతోనే అనివార్యంగా రాత్రిపూట టెంట్లలోనే అంగన్వాడీలు నిద్ర పోవాల్సిన పరిస్థితి. దీంతో పోలీసులు వచ్చి టెంటు పై దాడిచేసి అక్రమంగా అరెస్టు చేశారని, తీవ్రంగా ఖండించారు. మార్చి10వ తేదీలోగా అంగన్వాడీలకు వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని, లేకపోతే 11న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. విజయవాడలో అంగన్వాడి మహా ధర్నాకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారని, ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారని . అనేక మంది చెప్పులు, సెల్ఫోన్లు, బ్యాగులు తీసుకోకుండా ఈడ్చుకెళ్లారని తెలిపారు. దాదాపు వేయి మందిని అక్రమంగా అరెస్ట్ చేసి సుమారు 100 కిలోమీటర్ల దూరం పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లారని వివరించారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం మూడు జీఓలు ఇచ్చినప్పటికీ అవి పూర్తి స్థాయిలో అమలు కాలేదని తెలిపారు. 2019 నుంచి అంగన్వాడీలకు వేతనాలు. పెరగలేదన్నారు. అంగన్వాడీ టీచర్లు. హెల్పర్లు, మినీ కార్మికులకు 2024 జూన్ నుంచి జీతాలు పెంచుతామని ప్రభుత్వం. యూనియన్లతో ఒప్పందం చేసుకున్నప్పటికీ... నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. మినీసెంటర్లుకు సంబంధించి ఇంకా 1,800 సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు కావడం లేదని తెలిపారు. మంత్రులు, అధికారులను అనేక సార్లు కలిసినా ఫలితం లేనందున మహాధర్నా చేపట్టాల్సి వచ్చిందని, ఈ సందర్భంగా ప్రభుత్వం మార్చి 9, 10 తేదీల్లో చర్చలకు పిలిచి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశల వారీగా తమ ఆందోళనలకు సిద్ధం కావాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్వి నాయుడు, నాగమణి,యూనియన్ నాయకులు కాత్యాయని, షాహిన, సరళ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ పూజ

- విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేసిన ఎస్సై మల్లికార్జునరెడ్డి



విద్యార్థులకు అట్టలు పంపిణీ చేస్తున్న ఎస్సై

**ఓబుళదేవరచెరువు, మార్చి ప్రభాతవార్త**

మండలంలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ ఆధ్వర్యంలో శనివారం సరస్వతీ పూజలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు పంచరత్న సురేష్ శర్మ నేతృత్వంలో గణపతికి పూజలు నిర్వహించిన అనంతరం సర్వతీదేవికి విశేష పూజలు చేశారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులపై ఎటువంటి వత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా, అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా సరస్వతీ దేవి అనుగ్రహం ప్రసాదించాలని పూజించారు. అనంతరం జనసేన మండల పార్టీ కన్వీనర్ మేకల ఈశ్వర్, జిల్లా నాయకుడు అబ్దుల్లాలు 84 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రిని ఏర్పాటు చేశారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటి పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇదే సందర్భంలో రోడ్డు నిభందనలపై ఎస్సై మల్లికార్జునరెడ్డి విద్యార్థులకు తెలియచేశారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎస్సై మల్లికార్జునరెడ్డిని మల్లెల రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, జనసేన పార్టీ నాయకులు శాలువలు, పూలమాలలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మెన్ రాజేష్, లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు పంపిణీ

**అమడగూరు, మార్చి 7 ప్రభాతవార్త**



చెక్కు అందచేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నగానిపల్లిలోని ఎస్‌సి కాలనీకి చెందిన వెంకట లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో నమోదు చేసుకున్న నేపథ్యంలో ఆ పథకం ద్వారా వచ్చిన 2 లక్షల బీమా చెక్కును శనివారం ఆమె కుమార్తె యశోదకు అందజేశారు. అమడగూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్‌కు చెందిన బ్యాంకు కరస్పాండెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఎఫ్ఎల్ కౌన్సిలర్ వేమనారాయణ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో వెంకటలక్ష్మమ్మ ఈ బీమా పథకంలో నమోదు చేసుకున్నారని తెలిపారు. అందువల్ల ఆమె మృతి చెందిన తర్వాత కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా 2 లక్షల ఆర్థిక సహాయం అందిందన్నారు. అదేవిధంగా ప్రతి ఖాతాదారుడు సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లించి ఈ బీమా పథకంలో పేరు నమోదు చేసుకుంటే అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కుటుంబానికి ఆర్థిక భద్రత కలుగుతుందని ఆయన సూచించారు.

## ఘనంగా కోదండరామస్వామికి పూజలు

**అమడగూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన కోదండరామ లక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు అభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గురుదత్త స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులకు పంచామృతం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.కొత్తపల్లి గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మినర్వాలో మహిళా దినోత్సవ వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం అశోక్ నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని,మహిళల ప్రతిభ, ధైర్యం, సేవా భావం సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవం : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 07 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, నగరంలోని జేఎన్టీయూలో ఉన్న నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, డిఆర్డీఏ, మెప్మా, తదితర అన్ని ఇతర శాఖల విభాగాలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఆయా శాఖల జిల్లా మరియు ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు మెగా చెక్కు పంపిణీ చేయడం జరుగుతుందని డిఆర్డీఏ పిడి శైలజ తెలిపారు. బ్యాంకు లింకేజీ కింద 1301 కోట్ల రూపాయలను, స్త్రీనిధి రుణాలు కింద 240 కోట్ల రూపాయలు, ఉన్నతి పథకం కింద సుమారు 13 కోట్లు, పి.ఎం అజయ్ కింద 2.50 కోట్ల రూపాయల చెక్కులను, మహిళా రైతు సంఘాలకు ట్రాక్టర్ల పంపిణీ జిల్లా కలెక్టర్, ముఖ్య అతిథుల చేత పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## సకాలంలో పన్ను లు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

**జడ్పీ సీఈఓ, ఎంపీడీవో, పంచాయతీ అభివృద్ధి అధికారి.**

**అనంతపురం రూరల్, మార్చి 07 ప్రభాతవార్త**



పన్నులు చెల్లించాలని కోరుతున్న అధికారులు

అనంత రూరల్ మండలం రాచానపల్లిగ్రామపంచాయతీలో నివసించే ప్రజలు, పంచాయతీ పరిధిలో ఉన్న కళాశాలలు,పాఠశాలలు సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని జెడ్పి సీఈవో శివశంకర్, ఎంపీడీవో దివాకర్ రాచానపల్లి గ్రేడ్ 2 పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి కోరారు. శనివారం వారు గ్రామం లో ఇంటి పన్నులు చెల్లించని వారి వద్దకు వెళ్లి పన్ను లు చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న పన్నులు ఈ నెల 15 లో పు వసూలు చేయించాలని కమిషనర్, కలెక్టర్,డిపిఓ, మాకు దేశాలు ఇవ్వడం జరిగిందని వారి ఆదేశాల మేరకు గ్రామంలో ఎవరైనా ఇంకా ఇంటి పన్ను నీటి పన్ను చెల్లించని వారు ఉంటే ఈ నెల 15 లో పు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని వారు గ్రామ ప్రజలను, ప్రైవేట్ కళాశాలలో పాఠశాలల ప్రిన్సిపాల్ ను యజమాలను కోరారు. గ్రామాలలోమౌలికసదుపాయాలు కల్పించాలన్న, గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని కావున పన్నులు చెల్లించాలని గ్రామంలోని ప్రవేట్, కళాశాల యజమానులను, ప్రిన్సిపాల్ ను వారు కోరారు. ఇంకా ఎవరైనా ఇంటి, నీటి, ఇతర పనులు చెల్లించకపోతే తప్పకుండా చెల్లించాలని వారు కోరారు.

## మహిళా ఆరోగ్యమే.. కుటుంబానికి అసలైన బలం

- మారుతున్న జీవనశైలిలో మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- కిమ్స్ సవీర, కన్సల్టెంట్ ప్రసూతి గైనకాలజిస్ట్ డా.సురేఖ

**అనంతపురం, మార్చి 7 ప్రభాతవార్త బ్యూరో**



ప్రసూతి గైనకాలజిస్ట్ డా.సురేఖ

మహిళా ఆరోగ్యమే.. కుటుంబానికి అసలైన బలం అని మారుతున్న జీవనశైలిలో మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ మరింత వహించాల్సి ఉంటుందని లేకుంటే అనారోగ్యాల పాలు వుతారని కిమ్స్ సవీర కన్సల్టెంట్ ప్రసూతి గైనకాలజిస్ట్ డా.సురేఖ పేర్కొన్నారు. శనివారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మహిళ కుటుంబానికి మూలస్తంభం. ఇంటిని, పిల్లలను, ఉద్యోగాన్ని సమతుల్యం చేస్తూ అనేక బాధ్యతలు నిర్వహించే మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఆరోగ్యంగా ఉన్న మహిళే కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచగలదు. అందుకే ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం చాలా అవసరం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, పోషకాహార లోపం, హార్మోన్ల మార్పులు వంటి కారణాల వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా), థైరాయిడ్ సమస్యలు, పీసీవోఎస్, వాటిని క్రమబద్ధీకరించడానికి పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు, నువ్వులు తీసుకోవడం ముఖ్యం అన్నారు. డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు, స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. మన దేశంలో చాలా మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. 30 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా పాప్ స్మియర్ పరీక్షలు, రొమ్ము పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చు. ఆరోగ్యానికి ఐదు అలవాట్లు తప్పనిసరిగా పాటించాలి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం, సమతుల ఆహారం తీసుకోవడం, సరైన నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్యమే మహిళా శక్తి. మహిళలు తమ కుటుంబాన్ని చూసుకునేంతగా తమ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్న మహిళే సమాజానికి, కుటుంబానికి బలంగా నిలుస్తుంది. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ కిట్ల పంపిణీ

**శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త**



విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ స్టేషనరీ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని తరిమెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ చౌదిరెడ్డి, అనంతమ్మల కుమార్తె అనిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన గ్యారేజ్ కంపెనీ వ్యవస్థాపకులు ఫిలిప్స్, సోరూపన్ సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను తెలిపి ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదిరెడ్డి, అనంతమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన పుట్టపర్తి డిఎస్‌పి

**అమడగూరు, మార్చి 7 ప్రభాతవార్త**

అమడగూరు పోలీస్‌స్టేషను శనివారం పుట్టపర్తి డిఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులోని గ్యాంబ్లింగ్, మట్కా, ముఖ్యంగా బాల్య వివాహాలు, తదితర కేసుల వ్యవహారంలో పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తుదారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి డిఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో చోరీ

### - కెజికిపైగా వెండిని ఎత్తుకెళ్లిన దుండగులు

రామగిరి, మార్చి 7 ప్రభాతవార్త




ముత్యాలమ్మ ముఖ ద్వారానికి ఉన్న వెండి ఎత్తికెళ్లిన దృశ్యం, గ్రిల్‌కు రంధ్రం వేసి లోపలికి వెళ్లిన దృశ్యం



హుండీని పగలగొట్టిన దృశ్యం

మండలంలోని ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పడ్డారు. ఆలయ ఈఓ వెంకటేషులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఆలయంలకి ముగ్గురు వ్యక్తులు కారులో వచ్చి బ్లాక్ పెయింట్‌తో సిసి కెమెరాలను కనిపించకుం డా స్ప్రేచేసి చోరీచేశారు. గ్యాస్ కట్టర్‌తో వచ్చి తలుపులు భద్రంగా ఉన్న ఇనుప గ్రిల్‌ను గ్యాస్‌కట్టర్‌ద్వారా మనిషిపట్టేంత కట్‌చేసి లోపలికివెళ్లారు. అమ్మవారి గుడ్డి ముఖద్వారానికి ఉన్నవెండిని పూర్తిగా తీశారు. దానితోపాటు అమ్మవారి కన్నుగుడ్లు, పోతులయ్యస్వామి కోరమీసం, అమ్మవారి ఆలయంలో వెండి, కుంకుమ, గిన్నెలను ఎత్తుకెళ్లారు. ఈ వెండి కిలోకిపైగా ఉంటుందని ఈఓ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. అక్కడున్న హుండీని కూడా చోరీ చేసేందుకు పైభాగంలోని తొండాన్ని విరగొట్టారు. హుండీని పగలగొట్టడానికి వీలు కాకపోవడంతో వదిలేసి వెళ్లారు. ప్రస్తుతం కిలో వెండి రూ.2 లక్షలకుపైగా విలువ చేస్తోంది. ఆలయంలో ఈ ఏడాదిలోనే మూడవ సారి చోరీ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. 2025 మేలో జరిగిన చోరీ కేసులో ఎస్ఐ సుధాకర్‌యాదవ్ రికవరీ చేశారు. మళ్లీ సెప్టెంబర్ నెలలో రూ.1.32 లక్షలకుపైగా హుండీని పగలగొట్టి ఎత్తుకెళ్లారు. అది ఇప్పటి వరకు రికవరీ చేయలేదు. రాత్రి సమయంలో అమ్మవారి శక్తి తిరుగుతుందనిఎవరు జనం వెళ్లరు. ఇది అదునుగాచూసుకున్న దొంగలు ఇక్కడ చోరీకి తెగపడుతున్నారు. చోరీలు జరగకుండా పూర్తిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేవాదాయ శాఖకు ఈ ఆలయం అనుసంధానం అయినప్పటి నుంచే ఈ చోరీలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.

## అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతోంది

### సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభోత్సవంలో జడ్పిటిసి

అగళి, మార్చి 7 ప్రభాతవార్త



సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పిటిసి

మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చొరవతో అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతోందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని హల్లికెర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయితీకి పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సహకారంతో 15 లక్షల సిమెంట్ రోడ్డు పనులు మంజూ రు చేశారని, అధ్వానంగా ఉన్న రోడ్డుకు సిమెంట్ రోడ్డు వేశారని సదరు 15 లక్షల సిమెంట్ రోడ్డు పనులను జడ్పిటిసి ఉమేష్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, శివన్న, రమేష్, స్వామి, మంజునాథ్, హల్లికెర గ్రామ పంచాయితీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం మండల కాపునాడు అధ్యక్షుడిగా జి విద్యాసాగర్


అమరాపురం మార్చి 7 ప్రభాతవార్త



కాపునాడు మండల అధ్యక్షుడు దృశ్యం

అమరాపురం మండల కాపునాడు మండల అధ్యక్షుడిగా నడలుడం గ్రామానికి చెందిన బలిజ గోవిందప్ప కుమారుడు జి విద్యాసాగర్ ను ఎంపిక చేసినట్లు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ మరియు రాయలసీమ కాపు నాడు అధ్యక్షుడు పూల పాండురంగ లు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాపునాడు అధ్యక్షుడి గా ఎంపికైన జి విద్యాసాగర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బలిజ కులస్తులు అత్యధిక సీట్లలో విజయం సాధించడానికి బలిజ సోదరుల సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. బలిజల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా నిరుపేద కాపు బలిజ విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకోడానికి కాపునాడు సంఘం తరపున సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తానన్నారు. రాజకీయంగా ఆర్థికంగా బలిజల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. మండల కాపునాడు అధ్యక్షుడిగా తన ఎంపికకు సహకరించిన కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల కాపునాడు అధ్యక్షుడుజి విద్యాసాగర్ తెలిపారు.

## నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా



ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేస్తున్న బీజేపీనాయకులు

ధర్మవరంటౌన్ , మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆశీస్సులతో మైనార్టీ మోర్చా పట్టణకార్యదర్శి దాదాపీర్‌సహకారంతో రంజాన్‌పండుగ సందర్భంగా నిరుపేదముస్లింలకు రంజాన్ తోఫా అందజేసినట్టు బీజేపీ నాయకులు తెలిపారు. ఈమేరకు శనివారం 15మంది నిరుపేదముస్లీం కుట్నుబాలకు బీజేపీ నేషనల్ కౌన్సిల్‌మెంబరు అంబటిసతీశ్‌కుమార్, పట్టణఅధ్యక్షులు చంద్ర చేతులమీదుగా పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా ప్రదానకార్యదర్శి నబీరసూల్, ఓబీజీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాశ్ గౌడ్, మైనార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి ఖలీలం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.1,10,116 విరాళం

కనేకల్ మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రం కోసం బూసెట్టి కుటుంబ సభ్యులు రూ.1,10,116 విరాళాన్ని శనివారం ఆలయకమిటీకి అందజేశారు. దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు విశాలమైన సత్రం అవసరం ఉన్న నేపథ్యంలో ఈ నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ గురుస్వామి తిమ్మప్ప, అన్నదాన సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. భూసెట్టి విజయ్ కుమార్‌రాజు, శేషాచలంగుప్తా జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు పద్మావతి, ఉషారాణి, యోగేశ్వర ప్రసాద్, కావ్య, యోగేశ్వరి, వర్షిత్ వాసుదేవ్, మృదుల మంజరి ఈ విరాళాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, మురళీకృష్ణతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాటిల్ మూత నే కొళాయి మూత...!

వజ్రకరూరు మార్చి 7 ప్రభాతవార్త



సిస్టన్ ట్యాంక్ కుళాయికి బాటిల్ మూతను తగిలించిన దృశ్యం

మండలంలోని చాబాల గ్రామంలో చాబాలపోలికి వెళ్లే రస్తాలో ఉన్న సిస్టన్ ట్యాంకు కుళాయికు బాటిల్ మూతను తగిలించడంపై అటుగా వెళుతున్న వారు దానిని చూసి నవ్వుకుంటున్నారు. గత కొద్ది రోజులుగా కుళాయి పైపుకు మూత లేకపోవడంతో నీరు వృధాగా పోతూ ఉండేది. దీనిని గమనించను కొందరు దానికి బాటిల్ మూతను ఏర్పాటు చేశారు. ఆశ్చర్యంగా అది ఆ పైపుకు సరిపోవడంతో దానిని కొనసాగిస్తూ వస్తున్నారు. నీరు వృధాగా పోకుండా చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందించాల్సి ఉన్నప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు దేనికి వినియోగిస్తున్నారో, అవి ఏమవుతున్నాయో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నీటి నిర్వహణకు ఖర్చు చేస్తున్నప్పటికీ చిన్ని చిన్ని మరమ్మతులను కూడా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నాతాధికారులైన స్పందించి వేసవి దృష్ట్యా నీరు వృధా కాకుండా కొళాయి మూతను ఏర్పాటు చేయాల్సిన అవసరము, బాధ్యత ఎంతైనా ఉంది.

## కుటుంబం రాణించాలన్న "స్త్రీ" వల్ల సమాజంతో మార్పు..



రిషి విద్యాలయలో మహిళ దినోత్సవం జరుపుకుంటున్న ఉపాధ్యాయ బృందం

ధర్మవరం రూరల్ మార్చి 7 ప్రభాతవార్త

మహిళలు కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూనే..సమాజానికి బలమైన స్థంభాలని, సమాజంలో మార్పు రావాలన్నా స్త్రీ ప్రాముఖ్యత ఎంతోఉందని డీన్‌భాస్కర్ అన్నారు. శనివారంరిషివిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుక జరిగింది. ఈసందర్భంగా విద్యార్థుల తల్లులను పాఠశాలకు ఆహ్వానించి మహిళల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ మాట్లాడుతూ మహిళల ప్రోత్సాహం వల్లే పిల్లలు మంచి భవిష్యత్తునునిర్మించగలరని తెలిపారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ మహిళలు తమపై నమ్మకం పెట్టుకుని జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ తల్లి ప్రతి పిల్లవాడి జీవితంలో మొదటి గురువని తెలిపారు. మహిళలు తమను తాము గౌరవించుకోవడం, తమ విలువను గుర్తించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించారు. తల్లులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు పాఠశాల నిర్వహణ బహుమతులు అందజేశారు. ఏ.ఓ రంగారెడ్డి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లులు పాల్గొన్నారు.

## తల్లి ,తండ్రులు పిల్లలపై ప్రత్యేక నిఘ ఉంచాలి

సోమందేపల్లి మార్చి 7 ప్రభాతవార్త



ప్రజలకు ,మహిళలకు అవగాహన కల్పిస్తున్న డి.ఎస్.పి

ప్రతి కుటుంబంలోనూ తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక నిఘ ఉంచాలని డి.ఎస్.పి, నరసింగప్ప, పేర్కొన్నారు మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ ప్రాంతంలో శనివారం వజ్ర పహార్ అనే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్రడిజిపి, రాష్ట్రఈగల్ ఇంచార్జ్ఐజిపి, పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, సోమందేపల్లి గ్రామం నందు పెనుకొండ డీఎస్పీ సమక్షంలో వజ్రపహార్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమంలో పెనుకొండసీఐ , 6 మందిఎస్సైలు , సుమారు 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొని డ్రోన్ కెమెరా సహాయంతో టౌన్‌లోని మారుతీ నగర్, నక్కలగుట్ట, జెజెబి నగర్ ఇతర ప్రాంతాల్లో గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగాతీర్చిదిద్దాలనేఉద్దేశంతో కార్డన్‌అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించి వారికి వారి కుటుంబ సభ్యులకు గంజాయి వాడకంవల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. సంతబజార్ వాల్మీకి సర్కిల్ వద్ద గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేసి, గ్రామాన్ని గంజాయిరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గంజాయికి దూరంగా ఉండాలని గ్రామస్తులతో ప్రమాణం చేయించబడింది. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో 22 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలు సీజ్ చేయబడినవి. అని తెలియజేశారు. ముఖ్యంగా తండ్రుల కంటే తల్లులే ఎక్కువగా పిల్లలపై దృష్టి సారిస్తారని ప్రతి ఒక్క విషయాన్ని గమనించాలని గుర్తు చేశారు ఏది ఏమైనను మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా చేయి చేయి కలిపి ప్రతిఒక్కరూ గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకొందామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజలు, మహిళలు ,పోలీసులు ఉన్నారు.

## సజావుగా సాధారణ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

గుడిబండ మార్చి 07 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాధమ్మ, ఎంపిడిఓ కేశవరెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జెడ్పిటీసీభూతరాజు, డిప్యూటీతహశీల్దారు రామ్‌భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కేశవరెడ్డి మాట్లాడుతూ వేసవికాలం కాలం ప్రారంభంకానున్న నేపథ్యంలో గ్రామాలలో ఎలాంటితాగునీటిఎద్దడి తలెత్తకుండా తగినముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. అలాగే నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే విద్యుత్ ఏఈ విశ్వనాథం మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటికోసం వేసే బోర్లకు 12500 రూపాయలుఖర్చుతో ప్రభుత్వం విద్యుత్‌ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తోందని ఈ అవకాశాన్ని పంచాయతీ సర్పంచ్ లు, కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రత్నమ్మ, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, హౌసింగ్ ఏఈ త్రిశూల్, విద్యుత్ ఏఈ విశ్వనాథం, ఎంఈఓ ప్రసాద్‌రెడ్డి, ఎపిఓ జగదీష్, పిఆర్ ఇంజనీర్ సాయికుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, ఎంపిటిసిలు సుశీల, రాజన్న, సురేష్, రామచంద్ర, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## మట్టి అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో పిర్యాదు చేస్తాం

### -సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు

ఉరవ కొండ నియోజకవర్గంలోని విడపనకల్లు సమీపంలో ఎర్రితాత తిప్ప వెనుక భాగంలో ఉన్న కొండగుట్టను తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తుండటంపై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతోపాటు పిర్యాదు చేయనున్నట్లు సీపీఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కొండ పోరంబోకు బంజరు భూములలో మట్టిని జేసీబీలు పెట్టి తవ్వి జాతీయ రహదారులకు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు పెద్ద సంఖ్యలో వాహనాలలో యధేచ్ఛగా తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములలో మట్టిని తవ్వి కొంతమంది కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు సంపాధిస్తున్నారన్నారు. ఇదే విషయాన్ని అనేకమార్లు సీపీఐ పార్టీ తరపున స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు కావడంచేత ఈ అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులు విపరీతంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా యధేచ్ఛగా అధికారుల కళ్లముందరే జేసీబీలో మట్టిని తవ్వి వందలాది టిప్పర్లతో తరలిస్తున్నా ప్రశ్నించేవారే కరువయ్యారన్నారు. ఈ తవ్వకాలవల్ల వ్యవసాయ భూములు, జాతీయ రహదారులు కూడా దెబ్బతింటున్నాయని వాపోయారు. సహజ వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని చట్ట విరుద్ధంగా మట్టి తవ్వకాలుపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో తవ్విన మట్టికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన సాక్ష్యాలను కూడా కలెక్టర్‌ను కలిసి అందజేస్తామని ఎం.బి.చెన్నరాయుడు తెలిపారు.

## హెచ్‌పివిటీకా గర్భాశయ క్యాన్సర్ నివారణలో కీలకం

### - మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపుదల చాలా అవసరం - డాక్టర్ పి.ఎస్. మంజువాణి

మడకశిర మార్చి 07 ప్రభాతవార్త:



డిప్యూటి డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి.ఎస్. మంజు వాణి

మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ప్రారంభించిన హెచ్ పి వి టీకా కార్యక్రమం మహిళల ఆరోగ్య రక్షణలో ఒక కీలకమైన చర్య అని డిప్యూటి డి ఎం హెచ్ ఓ డాక్టర్ మంజువాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. మానవ ప్యాపిల్లోమా అనే వైరస్ వల్ల వచ్చే ఈ వ్యాధిని ముందుగానే నివారించడానికి హెచ్‌పివి టీకా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని అన్నారు. బాలికలఆరోగ్యరక్షణ దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించడం ఒక ముందుచూపు నిర్ణయమని తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని అన్నారు. ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించి మహిళల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం మహిళల్లో రక్తహీనత (అనీమియా), మధుమేహం, రక్తపోటు, గర్భాశయ క్యాన్సర్, స్తన క్యాన్సర్, పోషకాహార లోపం వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఈ వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ప్రభుత్వం తరచుగా స్క్రీనింగ్ కార్యక్రమాలు మరియు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోందని మహిళలు తప్పనిసరిగా వాటిలో పాల్గొనాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఉపకేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు ద్వారా వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని ఆరోగ్యకరమైన జీవనశైలి మహిళలు ఈ అలవాట్లు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చునని తరచూఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని మహిళలకు విజ్ఞప్తిని చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ఒక వినమ్ర విజ్ఞప్తి ఏమిటంటె ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోండని గర్భిణీ స్త్రీలు సమయానికి వైద్యపరీక్షలుచేయించుకోండని, హెచ్‌పివిటీకా కార్యక్రమాన్ని వినియోగించుకోండని ఆరోగ్యశిబిరాల్లో పాల్గొనాలని మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచండి "ఆరోగ్యవంతమైన మహిళ – ఆరోగ్యవంతమైన కుటుంబం – అభివృద్ధి చెందిన సమాజం" అనే లక్ష్యంతో ముందుకు సాగుదాం అని తెలియజేశారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షల ను ఈ సంధర్భంగా తెలియజేశారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయండి

గుమ్మఘట్ట మార్చి 07 ప్రభాతవార్త



ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు

కాకినాడలో 11వ తేదీ జరుగు సమావేశాన్ని జయప్రదం చేయండి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు టి జేఆర్ సుధాకర్ బాబు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఆధ్వర్యంలో జరుగు ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఎస్సీ సెల్‌కార్యదర్శి బీటీపీ గోవిందు పిలుపునిచ్చారు ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ జోనల్ ప్రెసిడెంట్లు ప్రధాన కార్యదర్శిలు కార్యదర్శిలు సంయుక్త కార్యదర్శిలు జిల్లా అధ్యక్షులు తాలూకా అధ్యక్షులు అందరు పాల్గొనికాకినాడలో 11వతేదీన జరుగుఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశము జయప్రదం చేయదని కోరుచున్నాను వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ విభాగము రాష్ట్రంలో బాగాపనిచేస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు ఎస్సీ సెల్ విభాగము బాగా పనిచేసే 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డివాములు దగ్ధం

పుట్టపర్తి టౌన్, మార్చి 7, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో మూడు గడ్డివాములకు నిప్పు అంటుకొని అగ్నికి ఆహుతి అయిన ఘటన వెలుగు చూసింది. శనివారం స్థానికులు, రైతులు తెలిపిన వివరాల మేరకు ఎవరో ఆకతాయి బీడీ తాగి పారవేయడంతో నిప్పు రాసుకుని వరిగడ్డి వాములకు నిప్పు అంటుకుందన్నారు. వెంటనే గమనించి అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకునే లోపే మంట చుట్టుముట్టి మూడు గడ్డివాములు కాలి బూడిది అయ్యాయన్నారు. రైతులు లక్ష్మప్ప, కేశప్ప, సాయి ప్రసాద్ కి చెందిన ఈ గడ్డివాములు తో పాటు డ్రిప్పు పైపులు కాలిపోయాయన్నారు. ఇటీవల ఒక్కొక్కరు 10 ఎడ్లబండ్లు చొప్పున వరిగడ్డి కొని వామివేశామని ఒక్కొక్క గడ్డివాని రూ.60 వేల రూపాయలు విలువ చేస్తుందన్నారు. అదేవిధంగా రూ.20 వేల రూపాయలు విలువ చేసే డ్రిప్పు పైపులు కూడా కాలిపోయాయన్నారు. మొత్తం మీద రూ. 2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. అగ్నిమాపక అధికారులు నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

### - భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి పల్లకీ మోస్తున్న దేవాదాయశాఖ జిల్లా ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎస్.తిరుమలరెడ్డి

జిల్లాలో ప్రసిద్ధ చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ చవితి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించగా వారు శ్రీవారి పల్లకీ మోసారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆఫ్ సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలి

### - బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యువల్ చేయకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీల ఇల్లు ముట్టడిస్తాం

### -బిసివి అధ్యక్షులు శివరామకృష్ణ ప్రజా సంఘాల నేతలు వెల్లడి

పెనుకొండ మార్చి 7 ప్రభాతవార్త



బిసివి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం




ధర్నా లో మాట్లాడుతున్న బీసీవి అధ్యక్షులు శివరామకృష్ణ

ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యువల్ చేయకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇల్లు ముట్టడిస్తామని బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, పలు ప్రజాసంఘాల నేతలు వెల్లడించారు. శనివారం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలోని కృష్ణదేవరా సర్కిల్, గాంధీ సర్కిల్, తెలుగుతల్లి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా పురవీధులలో ర్యాలీ నిర్వహించి తపాలా కార్యాలయం ను ముట్టడించి, ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిసివి అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్ఏను రెన్యువల్ చేయాలని, లేని పక్షములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాల ముట్టడి ద్వారా తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తాము అని, అప్పటికి స్పందించి రెన్యువల్ చేయకపోతే ఎమ్మెల్యేలు ఎంపీలు ఇల్లు ముట్టడిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్డిటి సేవలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, ఆర్‌డిటి సేవలకు ఆటంకం కలిగించడం చాలా దారుణం అని తెలిపారు. పలు ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయకపోతే వచ్చే స్థానిక ఎన్నికల ముందు ప్రజా ఉద్యమం తీసుకువస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగేపల్లి నాగరాజ, గౌరవ సలహాదారులు మునుమడుగు నరసింహులు, రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గట్టు రామాంజనేయులు, తరిమెల సూరి, నరేష్, పోతున్న, హనుమంతు, రామంజి, జిల్లా యూత్ అధ్యక్షుడు పెనుగొండ శశి, ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు రంగేపల్లి కదిరిప్ప, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు రిటైర్డ్ విఆర్ఓ గోవిందప్ప, గోరంట్ల మండలం కమ్మవారి పల్లి నరసింహులు, నాగరాజ్., సోమందేపల్లి మండలం మూర్తి, కుమార్, భాష, బుల్సముద్రం కుమార్, రుద్ర, కొండపల్లి రంగనాథ్, పెనుగొండ ఎస్సీ కాలనీ యూత్, పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం....

### ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గోరంట్ల లో పోస్టల్ విడుదల.



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం.

గోరంట్ల మార్చి 7 ప్రభాతవార్త

టీఈటీ నోటిఫికేషన్కు ముందు 2010 సంవత్సరం కన్నా ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని కోరుతూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి, 10 వ తేదిన ఢిల్లీలోని జంతర్మాంతర్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎపిటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గోరంట్ల, యందు" చలో ఢిల్లీ పోస్టర్ ను. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్ మండల గౌరవ అధ్యక్షులు 6. రామచంద్రప్ప, మండల అధ్యక్షులు సుధాకరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా అణటర్, సూర్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీటీఎఫ్ గోరంట్ల సీనియర్ నాయకులు ఆదినారాయణ, సుధాకర . మంజూరొలాహ, ఓబిలేష్, మోహన్రెడ్డి, రంగారెడ్డి, నాగరాజం రామాంజినేయులు, వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి, అదామ్ భాషా, భాస్కర్ పక్కీర్ నాయక్, చంద్రశేఖరెడ్డి, నాగిరెడ్డి, పార్వతి, శారద, సుశీల, చంద్రమోహన్, బాబు నాయ క పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కలిపే కొత్త అమృత భారత్ రైలు

గుంతకల్ రైల్వే మార్చి 07 : ప్రభాత వార్త



గుంతకల్ రైల్వే డివిజన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కలిపే కొత్త అమృత భారత్ రైలు మార్చి 11న నాగర్‌కోయిల్ నుండి చర్లపల్లికి ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ రైలు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ . ఈ రైలు మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు స్టేషన్లలో అగును. సుళ్లూరుపేట, నాయుడుపేట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు మరియు సత్తెనపల్లి స్టేషన్ లలో అగును. ఈ రైలులో స్లీపర్ మరియు సెకండ్ క్లాస్ జనరల్ కోచ్‌లు ఉంటాయి. దీని ద్వారా ఈ మూడు రాష్ట్రాల దూరప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం చేయడానికి ఎంతో ఉపయోగం కలుగుతుంది అధికారులు తెలియజేశారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఎస్.మహబూబ్‌బాషాకు ఘనంగా వీడ్కోలు

**-సేవలను కొనియాడి ఘనంగా సత్కరించిన రెవెన్యూ సిబ్బంది, ప్రజలు**



డిప్యూటీ కలెక్టర్ ఎస్.మహబూబ్‌బాషాను సత్కరించి జ్ఞాపికను అందిస్తున్న ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, సిబ్బంది

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త

ఉరవకొండ మండల తహశీల్దా ర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది మంగళగి రిలోని సీసీఎల్ కార్యాలయంలో బడ్జెట్ అండ్ పెన్షన్స్ విభాగంలో అసిస్టెంట్ సెక్రెటరీ గా నియమితులైన బదిలీ అయిన ఎస్.మహబూబ్‌బాషా వీడ్కోలు కార్యక్ర మం శనివారం మధ్యాన్నం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మండల ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ అధ్యక్షత వహించగా ఈఆర్‌వో టి.పద్మావతి, యాడికి, వజ్రకరూరు మండలాల తహశీల్దార్లు ప్రతాప్‌రెడ్డి, నరేష్‌కుమార్, ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉరవకొండ మండల తహశీల్దార్‌గా 2024 ఆగస్టు 5న బాధ్యతలు చేపట్టిన ఎస్.మహబూబ్‌బాషా మండల ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. మృధు స్వభావి అయిన ఆయన కార్యాలయాని కి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను గౌరవిస్తూ వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. సన్మాన గ్రహీత, డిప్యూటీ కలెక్టర్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజలకు అవకాశం ఉన్నంత మేరకు సేవ చేయగలిగానని ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, తోటి ఉద్యోగులు చూపిన ప్రేమాభిమానులను ఎప్పటికీ మర్చిపోనన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ ఎస్.మహమూబ్‌బాషాను షాలువాలుకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞానికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడీటీ వరప్రసాద్, మండల సర్వేయర్ రత్నాకర్‌బాబు, కార్యాలయ సిబ్బంది, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఉన్నత పాఠశాలలో తాగునీటి ఎద్దడి

రామగిరి, మార్చి 7 ప్రభాతవార్త



విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో ఇంటికి వెళ్ళి ప్లేట్లను కడుగుతున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లి ఉన్నత పాఠశాలలో తాగునీటితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 10 రోజులుగా పాఠశాలలోని బోరు పని చేయకపోవడంతో విద్యార్థులు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం తరువాత ప్లేట్లు శుభ్రం చేసుకోవాలంటే నీరు లేదు. విద్యార్థులు మరుగుదొడ్ల వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్‌ఎంకు ఫిర్యాదు కూడా చేశారు. పాఠశాలలోని మోటారులో చిన్న సమస్య ఉందని దానిని కూడా మరమ్మత్తులు చేయలేదన్నారు. ఎవరైనా గ్రామంలో పెద్దలకు చెబితే మోటారు మరమ్మతు లు చేయిస్తారని కానీ అలా చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోండి

**ఎఫ్పిఓ సిసి దేవరాజు, వృత్తి మేనేజర్ నరసింహ**

గుడిబండ మార్చి 7 ప్రభాతవార్త



వ్యవసాయ పరికరాలను చూపిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్పిఓ సిసి దేవరాజు, వృత్తి సంస్థ మార్కెటింగ్ మేనేజర్ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు, వేపపిండి, మంచింగ్ పేపర్స్, స్ప్రేయర్ లు, ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు, పైపులు తదితర వస్తువులు తక్కువ ధరలతో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**ప్రిన్సిపాల్ రమాదేవి**

గుడిబండ మార్చి 7 ప్రభాతవార్త



ప్రిన్సిపాల్ రమాదేవి

మండల పరిధిలోని కరికెర గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12 తేదీ నుండి ఆరవ తరగతి లో 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూప్ లో 40 సీట్లు, రెండవ సంవత్సరంలో 30సీట్లకు అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

వజ్రకరూరు మార్చి 7 ప్రభాతవార్త



న్యూట్రిషన్ గార్డెను పరిశీలిస్తున్న ఎంఈఓ2 తిమ్మప్ప

పిల్లలకు చిన్నతనం నుండే నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ 2 తిమ్మప్ప సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలోని కమలపాడు, కమలపాడు తండాలోని పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి కొరకు ముందస్తు ప్రవేశాలను సమర్థవంతంగా చేపట్టలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న న్యూట్రిషన్ గార్డెన్స్ ను పరిశీలించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇతరాత్రాసామాజిక అంశాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థి దశలోనే పెరటి తోటల పెంపకము వంటి వాటిపైకూడా వారికిశిక్షణ ఇవ్వలన్నా రు. నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యతోపాటు మౌలిక వసతులు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వీటిని సద్వినియోగంచేసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు పాటుపడాలని సూచించారు.

## ఎండలు పెరుగుతున్నాయి వడదెబ్బ నుండి అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

రాయదుర్గం మార్చి 7 ప్రభాతవార్త

ప్రస్తుత వేసవికాలంలో ఎండలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ నుంచి అప్రమత్తంగా ఉండాలని రాయదుర్గం మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ ప్రజలకు సూచించారు. రాయదుర్గం మండల రాయంపల్లి గ్రామంలో దోమలనివారణ, వేసవిలో వచ్చే వడదెబ్బపై అవగాహన కల్పించారు. వడదెబ్బ తీవ్ర పరిస్థితుల్లో మెదడు, గుండె, కిడ్నీ, కాలేయంపై ప్రభావం చూపి ప్రాణాపాయం సంభవించవచ్చని తెలిపారు. ఎక్కువసేపు ఎండలో ఉండటం, తగినంత నీరు తాగకపోవడం వల్ల వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా రైతులు, భవన నిర్మాణ కార్మికులు, చిన్నపిల్లలు ముఖ్యంగా వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి చల్లని నీరు ఇవ్వాలని, అవసరమైతే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని సూచించారు. అలాగే ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి వారం "ఫ్రైడే డ్రైడే" పాటిస్తూ దోమల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, రవి రాజు, ఏఎన్‌ఎం వినోద కుమారి, ఎంఎల్‌హెచ్‌పీ కవిత, అంగన్వాడీ కార్యకర్త సుజాత మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మీ , చంద్ర కల ,సురేఖ పాల్గొన్నారు.

## దారి దోపిడీకి యత్నించిన వారికి జైలు శిక్ష

సోమందేపల్లి మార్చి 7 ప్రభాతవార్త



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎస్సై రమేష్ బాబు

కళ్ళల్లో కారం కొట్టి డబ్బు దొంగతనం చేయాలి అనుకున్న వారిని కటకటాల పాలు చేసింది చట్టం, మండలంలోని గుడిపల్లికి చెందిన రమేష్ పట్టణంలో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు, ఇందులో భాగంగా అతను రోజు తన గ్రామానికి డబ్బు తీసుకుని వెళ్లేవాడు, దీనిని గమనించిన ముగ్గురు దొంగలు 12/11/25 నా రాత్రి పాపిరెడ్డిపల్లి సమీపంలో సురేష్ పై కారంపొడితో దాడి చేశారు, అప్పుడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన శ్రీ రమేష్ బాబు నిందితులను అరెస్ట్ చేసి శనివారం కోర్టులో హాజరు పరిచారు, న్యాయమూర్తి పలు కేసుల్లో నిందితులుగా ఉన్న నాగార్జునరెడ్డి, ప్రేమకుమార్, నంద లకు 15 రోజులు జైలు శిక్ష విధించారు, ఎవరైనా గంజాయి వాడిన, మద్యం తాగి గొడవలు చేసిన, మత్తు పదార్థాలు వాడి అల్లర్లు సృష్టించిన ఉపేక్షించేది లేదని శ్రీ రమేష్ బాబు ఈ సందర్భంగా తెలియజేశారు..

## రైల్లో విస్తృత తనిఖీలు

ధర్మవరంటౌన్ , మార్చి 7 ప్రభాతవార్త



ధర్మవరం రైల్వే స్టేషన్‌లో రైల్లో తనిఖీలు చేస్తున్న జీఆర్పీ సీఐ అశోక్ కుమార్, ఎస్ హెచ్‌ఓ షణ్ముకానందరెడ్డి

రైల్లో గంజాయి, మత్తుపదార్థాలు రవాణా జరుగుతున్నాయని ఉన్నతాధికారులు ఆదేశాలతో శనివారం రైల్లో జీఆర్పీ సీఐ అశోక కుమార్, ఎస్ హెచ్ ఓ షణ్ముకానందరెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం రైల్వేస్టేషన్ లో వచ్చిపోయే రైల్లో ప్రయాణించే వారి బ్యాగులను రైల్వేజీఆర్పీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీచేశారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో కూడా ప్రయాణీకుల బ్యాగులను తనిఖీ చేయడం జరిగిందని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఎవరైనా రైల్లో గంజాయి.. ద్రవ్యాలు తీసుకెళ్లితే చర్యలు తప్పవన్నారు. గంజాయి, మాధక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. వీటి వల్ల యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని సీఐ తెలిపారు ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రదాన లక్ష్యమన్నారు.

## సమ్మెకాలపు ఒప్పందాలకు జీఓలు జారీచేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపడుతున్నట్లు పారిశుధ్యకార్మికులు

ధర్మవరంటౌన్ , మార్చి 7 ప్రభాతవార్త

సమ్మెకాలపు ఒప్పందాలకు జీఓలు జారీ చేయాలని జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, రైతుసంఘం జిల్లా ప్రదానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్నలు, పేర్కొన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు రెండవ రోజు శనివారం కొనసాగాయి ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 3,32,000 కోట్ల రుపాయిలు బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయడం, సమానపనికి సమాన వేతనం చెల్లించడం, ప్రభుత్వమే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ కార్మికులందరూ ఆశించారన్నారు. కానీ ప్రభుత్వం కార్మికుల ఆశలను నెరవేర్చేదిశగా ఆర్థిక మంత్రి పయ్యావులకేశ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లేదన్నారు. దీనికి నిరసనగా రెండు రోజులపాటు దీక్షలు చేయ్యడ జరిగించన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయా జిల్లా ఉపాధ్యక్షుడు ఆయాబ్ ఖాన్, నాయకులు ఎల్ ఆదినారాయణ, జీవీ రమణ, ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు కేశగాళ్ల వెంకటేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్యక్షులు మేకల బాబు, కార్యదర్శిముకుంద, రెగ్యులర్ నాయకులు పుల్లన్న, శ్రీరాములు, యూనియన్ నాయకులు చెన్నకేశవులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కుంచటిగ వక్కలిగ డైరెక్టర్లు

మడకశిర మార్చి 07 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట బండ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం కుంచటిగ వక్కలిగల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలం నుంచి కొత్తగా 6 మంది డైరెక్టర్లు ను ఎన్నుకోవడం జరిగిందని కుంచటిగ వక్కలిగ లు తెలియజేశారు. మడకశిర మండలం నుంచి దేవన్న, ఆమిదాలుగొంది పంచాయతీ నుంచి బి. రామప్ప, బుళ్ళ సముద్రం పంచాయతీ నుంచి హనుమంతప్ప, కదిరేపల్లి పంచాయతీ నుంచి రిటైర్డ్ ఆర్మీ నరసింహమూర్తి, హరే సముద్రం పంచాయతీ నుంచి డిబి నాగరాజు, గౌడనహళ్లి పంచాయతీ నుంచి మాలే గౌడ్ లను డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరిగిందని కుంచటిగ వక్కలిగ లు తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ మార్చి 7 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కృష్ణప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని కోట ప్రాంతంలో మారెమ్మ దేవాలయం వద్దనున్న మహర్షి వాల్మీకి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలో ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కోశాధికారి పై తోట రఘు, సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకుల గవిసిద్ద, వెంకటలక్ష్మి ల ఆహ్వానం మేరకు పెళ్లి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు అఖిల, భానుప్రసాద్ లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవ సమితి గౌరవ అధ్యక్షులు పై తోట సిద్ధప్ప, సభ్యులు బోయ వెంకటేశులు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, పై తోట ముత్తయ్య, శ్రీనివాసులు, హనుమంతు, ఆంజనేయులు, రాముడు, మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్, పైగేరి సిద్దేశ్వర హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ ఎస్.మహబూబ్‌బాషాను సన్మానించి ఎఫ్‌పీ షాపు డీలర్లు

**-పదోన్నతిపై మంగళగిరికు వెళుతున్నందుకు శుభాకాంక్షలు**

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



డిప్యూటీ కలెక్టర్ ఎస్.మహబూబ్‌బాషాను సన్మానిస్తున్న మండల ఎఫ్‌పీ షాపు డీలర్లు

ఉరవకొండ మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది మంగళగిరిలోని సీసీఎల్ కార్యాలయంలో బడ్జెట్, పెన్షన్స్ విభాగంలో అసిస్టెంట్ సెక్రెటరీగా నిమితులై బదిలీపై వెళుతున్న ఎస్.మహబూబ్‌బాషాను మండల ఎఫ్‌పీ షాపు డీలర్లు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఎస్.మహబూబ్‌బాషా వీడ్కోలు సభ జరుగగా హాజరైన మండల ఎఫ్‌పీ షాపు డీలర్లు తహశీల్దార్‌గా ఎస్.మహబూబ్‌బాషా అందించిన సేవలను కొనియాడి షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీ షాపు డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గుడి బండయ్య, డీలర్లు పెద్దకోట్ల శ్రీనివాసులు, చాబాల ఈశ్వరయ్య, రామస్వామి, హొన్నూరుస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 9న ఉరవకొండలో జరిగే సేవ్ ఆర్డీటీ ధర్నాకు దివ్యాంగులు భారీగా తరలిరావాలి

**-వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే ఆంజినేయులు**

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే ఆంజినేయులు

ఈనెల 9వ తేదీన అఖిల పక్షం ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి నేతృత్వంలో జరిగే సేవ్ ఆర్డీటీ ధర్నాకు నియోజకవర్గంలోని దివ్యాంగులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే ఆంజినేయులు పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఆర్డీటీ సంస్థ దివ్యాంగుల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటునందించిందని కృత్రిమ అవయవాలు అమర్చడం, జీవనోపాధులు కల్పించి సమాజం గౌరవ మర్యాదలు పెరిగేలా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అలాంటి సంస్థకు కేంద్రం ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించకపోవడంతో సేవలు నిలిచిపోయి సంస్థ తరలిపోయే పరిస్థితులు ఏర్పడటాన్ని దివ్యాంగులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఆర్డీటీ సంస్థ పరిరక్షణకు ప్రతి దివ్యాంగులు పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగుల నాయకులు కామన్నకట్ట ఎర్రిస్వామి, బండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుమాకులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

**-పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు ఘన సత్కారం**

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినులను సత్కరించిన దృశ్యం

మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాకే భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉరవకొండలోని శివరామిరెడ్డి కాలనీలోగల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హనుమప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సాకే భాస్కర్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు కూడా అవకాశాలు, హక్కులు, గౌరవం దక్కాలన్నారు. మహిళా సాధికారత అంటే మహిళలకు స్వేచ్ఛను, సమానత్వాన్ని, వారి నిర్ణయాలు వారే తీసుకునే శక్తిని ఇవ్వడం అన్నారు. ముఖ్య అతిథి బి.హనుమప్ప మాట్లాడుతూ మహిళలు కలలను నిజం చేసుకునేందుకు, వారి భద్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. ప్రతి మహిళ తనలో ఉన్న శక్తిని గుర్తించి ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులు ఎం.వసంతమ్మ, ఎం.వరలక్ష్మి, టి.నాగవేణి, వై.రామాంజినమ్మ, ఎస్.సుమియాబేగం, ఎస్.సునీత, అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, చాముండి, నందిని, పాఠశాల వంట ఏజెన్సీకు చెందిన ఎర్రమ్మలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇంటికి క్యూరింగ్ చేస్తూ కిందపడి బేల్దార్ మృతి

**-ఆమిద్యాల గ్రామంలో ప్రమాదం, ఉరవకొండలో విషాదం**

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త



మృతి చెందిన బేల్దార్ సలీమ్

కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి నీటితో క్యూరింగ్ చేస్తూ గోడ కుంగిపోయి బేల్దార్ సలీమ్ (30) కిందపడి మృతి చెందిన ఘటన ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముండే సలీమ్ బేల్దార్ వృత్తి చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకొంటున్నాడు. ఈక్రమంలో ఆమిద్యాల గ్రామంలో కొత్తగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టాడు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి ఇంటి మేడపై నిల్చొని నీటితో గోడలకు క్యూరింగ్ చేస్తుండగా అతను నిల్చున్న గోడ కుంగిపోవడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య యాస్మిన్, ఐదు, రెండు సంవత్సరాల వయసుగల ఇద్దరు కుమార్తెలు, తల్లిదండ్రులు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఘనంగా శ్రీ సాయి విద్యానికేతన్ 17వ వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకల దృశ్యం

అమరాపురం మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సాయంత్రం పాఠశాల 17వ వార్షికోత్సవ వేడుకలను వక్కలిగ సేవా సమితి అధ్యక్షులు యంజారప్ప, సాయి విద్యానికేతన్ పాఠశాల కమిటీ సమక్షంలో ఏర్పాటు చేసిన 17వ వార్షికోత్సవ వేడుకలను టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, బి ఎల్ అర్ వీరక్యాతరాయప్ప, ఎంపీటీసీనాగభూషణ్ ,పాఠశాల కార్యదర్శి నాగోనపల్లి మంజునాథ్, వైకాపా కన్వీనర్ త్రి లోక్నాథ్, మహేంద్ర గ్రానైట్ యజమాని నాగభూషణ్ ,సర్పంచ్ గోవిందప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు టిప్పేస్వామి, రాఘవేంద్ర, ఈరన్న, సత్యనారాయణ, నాగరాజు, జగదీష్ ,తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లు వివిధ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వక్కలిగ సేవా సమితి అధ్యక్షుడు యంజారప్ప ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్టీల్ వస్తువులను అందజేసి ప్లాస్టిక్ రహిత సమాజానికి తోడ్పడాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ ద్వారా వచ్చే అనర్థాలను ఈ సందర్భంగా వివరించి విచ్చేసిన ప్రముఖుల ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో పాఠశాలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు పాఠశాల కార్యదర్శి నాగోనపల్లి మంజునాథ్, ఏవో తిప్పేస్వామి లు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శన చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఆనంద పరవశం చేశారు. విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలో భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. మరియు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతంగా ఎదుగుతారు

**- ఘనంగా సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రధానోత్సవం - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో లక్ష్మినారాయణ, ఎస్ఐ శివ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

బెలుగుప్ప, మార్చి 7 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంపిడిఓఓ లక్ష్మినారాయణ, ఎస్ఐ శివ

బెళుగుప్ప మండల కేంద్రంలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మినారాయణ, ఎస్ఐ శివ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, హనకనహాల్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సైన్సు ఉపాధ్యాయులు మేడాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..విద్యార్థులను ప్రాథమిక విద్య దశ నుంచే ప్రోత్సహించడం వలన ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ముఖ్యంగా ఇలాంటి సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో మేధోశక్తి పెరుగుతుందన్నారు. దానికి తోడు సైన్స్ ఇనోవేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వారికి ప్రోత్సాహక అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ స్థాయిలో విద్యార్థులకు సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారన్నారు. కేవలం విద్యయే కాకుండా ఇలాంటి మేధోశక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలో ఇలాంటి విద్యార్థుల కోసం విద్యాపరమైన కార్యక్రమాలు చేసేటప్పుడు సహకారం అందించాలన్నారు. అనంతరం సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక అవార్డులను అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మినారాయణ, ఎస్ఐ శివ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, హనకనహాల్ జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం వేణుగోపాల్, సైన్స్ ఉపాధ్యాయులు మేడా ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, భారతి, నాగవేణి, ఎర్రిస్వామి మమత, నవీనబాయి, మాలశ్రీ, శిరీష, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

